మీ సేవలో ....

ఆంధ్రజ్యోతి

మీ సమస్యలు తెలపండి
9985411164
ఆంధ్రజ్యోతి కాపీ కోసం
9642733023
ప్రకటనల కోసం:
9985921397

విజిలెన్స్ దాడులు

తాడిపత్రి రూరల్ అగస్టు31 (అన్‌లైన్) మండలంలోని పలుచోట్ల విజిలెన్స్ ఎస్పి రంగారెడ్డి సిబ్బందితో కలసి మంగళవారం దాడులు చేశారు.ఈదాడుల్లో గ్రానైట్ గుండ్లు వున్న 5లారీలను సీజ్ చేసి 40వేల రుపాయల జరిమాన విధించారు.మరోచోట మోటర్ వెహికల్ అధికారి శేషాద్రి దాడి జరిపి 7వాహనాలను సీజ్ చేసి 60వేల జరిమాన విధించారు.

తాడిపత్రి జోన్
ఆంధ్రజ్యోతి

బుధవారం 01-09-2010 11

ముస్లిం సోదరులకు ఫయాజ్ ఇఫ్తార్

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇస్తున్న ఫయాజ్

తాడిపత్రి, అగస్టు31(అన్‌లైన్) రంజాన్ మాసాన్ని పురుస్కరించుని ఉపవాస దీక్షలు వున్న ముస్లిం సోదరులకు మంగళవారం రాత్రి టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యాదర్శి ఫయాజ్‌బాషా ఇఫ్తార్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా ఇఫ్తార్ విందు ఇస్తున్నామన్నారు.అదేవిధంగా ఈ యేడాది కూడా ఇఫ్తార్ ఇస్తున్నామని ఆయన తెలిపారు. రెండురోజుల పాటు మసీదుల్లో ఇఫ్తార్ ఇస్తామన్నారు. మంగళవారం నందలపాడులోని మసీదు,ఇతర ప్రాంతాల్లోని మదీన, ఫత్వా, రోజా, సయ్యద్‌మస్తాన్‌వలి తదితర 8 మసీదుల్లో ఇఫ్తార్ ఇచ్చామన్నారు. అంతేకాకుండా తన ఇంటి వద్ద పట్టణంలోని ముస్లీంలకు ఇఫ్తార్ ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. పెదలకు బట్టల పంపిణి చేయనున్నామని చెప్పారు.

తమలపాకు రైతుకు తప్పని కష్టాలు

తెగుళ్లబారిన పడ్డ తమలపాకు చెట్లు,

పంటను పీకివేస్తున్న దృశ్యం

యాడికి, ఆగస్టు 31(ఆన్‌లైన్) ఏ శుభకార్యం చేసినా, ఏ పూజ చేసినా ఆయా కార్యక్రమాల్లో తమలపాకులు తప్పకుండా ఉండి తీరాల్సిందే. దేవుడికి ఎంతో ప్రీతిపాత్రమైన తమలపాకును పండించే రైతులకు కష్టాలు తప్పడంలేదు. మండలంలోని రాయలచెరువు గ్రామం చుట్టుప్రక్కల సుమారు 70 ఎకరాల్లో రైతులు తమలపాకును పండిస్తున్నారు. తెగుళ్ల బెడద వల్ల రైతులు నష్టాలను చవిచూస్తూ కష్టాలనుభవిస్తున్నారు. సాధారణంగా మొక్కలు ఒకసారి నాటితే మూడేళ్ల వరకు దిగుబడి ఇస్తాయి. కాని ప్రస్తుతం తెగుళ్ల బారినపడి పంట ఒక సంవత్సరానికే నాశనమవుతోంది. తెగుళ్ల నివారణకు ఎన్నిమందులు వాడినా ఫలితం ఉండడంలేదు. 'ఒక ఎకరా సాగుచేయాలంటే దాదాపు రూ.70వేలు పెట్టుబడి పెడతాం. కాని పెట్టిన పెట్టుబడిలో సగం కూడా చేతికంద డంలేద'ని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు రెండు నెలలక్రితం వచ్చిన గాలి వానకు తీవ్ర పంటనష్టం కలిగి రైతులను ఆర్థికంగా చిదిమేసింది. అప్పుడు ఎమ్మెల్యే జేసీ దివాకర్‌రెడ్డి వచ్చి నష్టపరిహారం కలిగిస్తామని రైతులకు హామీఇచ్చివెళ్లారు. కాని ఇంతవరకు ఏ అధికారి గాని పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు వాపోతున్నారు. వేరుసెనగరైతులకు నష్టపరిహారాలు, ఇన్సురెన్స్‌లు ఇస్తారే గాని మావైపు మాత్రం ఎవరూ కన్నెత్తి చూడడం లేదంటూ ఆరోపిస్తున్నారు.

సుబ్బరాయుడు, తమలపాకురైతు : గత మూడు సంవత్సరాల నుండి తెగుళ్ల వలన సరైన దిగుబడి రాక నష్టాలను చవిచూస్తున్నాం. రెండెళ్ల క్రితం గాలివానకు తీవ్రంగా పంటనష్టం కలిగింది. అధికారులు స్పందించి మాకు నష్టపరిహారం ఇప్పించాలి

బాలయ్య, తమలపాకురైతు : తెగుళ్లకు ఎన్నిరకాల మందులు వాడినా ఫలితం ఉండడం లేదు. దీంతో చెట్లన్నీ పీకి మళ్లీ కొత్త మొక్కలు నాటాం. మళ్లీ యథాప్రకారం తెగుళ్లు వస్తున్నాయి. ఇప్పటికే ఆర్థికంగా చాలా నష్టపోయాం. ప్రభుత్వం స్పందించి మమ్మల్ని ఆదుకోవాలి

వ్యక్తి మృతి

తాడిపత్రి రూరల్ అగస్టు31 (అన్‌లైన్) మండలంలోని చుక్కలూరుకు చెందిన శేఖర్(35) చికిత్స పొందుతూ వృతి చెందాడని మంగళవారం పోలీసులు తెలిపారు. ఈనెల29న కడుపునొప్పి భరించలేక పురుగులు మందు తాగి అత్మహత్యకు పాల్పడ్డ సంగతి పాఠకులకు విదితమే.

గడేహోతూరులో పారిశుధ్యం పనులు

వజ్రకరూరు,ఆగస్టు31(ఆన్‌లైన్): మండల పరిధిలోని గడేహోతూరు, చిన్న హోతూరు గ్రామాలలో మంగళవారం వైద్య సిబ్బంది పారిశుధ్యం పనులు నిర్వహించారు. వైద్యాధికారి వెంకటస్వామిచౌదరి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్‌లు గురుప్రసాద్, శారదమ్మ, వైద్యసిబ్బందిచే పారిశుధ్యం పనులు చేయించారు. మురికి గుంటలు, డ్రైనేజీ కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. త్రాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు.

అక్షరాభ్యాసంపై శిక్షణ

తాడిపత్రి రూరల్

అగస్టు31 (అన్‌లైన్)

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక అధికారి రామాంజనేయులు, కోఆర్డినేటర్ సునితలు అక్షరా భ్యాసంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.2012 మార్చినాటికి 80శాతం సాధించాలని వారు కోరారు. శిక్షణలో వాలంటీర్లు,కోఅర్డినేటర్లు పాల్గొన్నారు.

2న పింఛన్ల పంపిణీ

వజ్రకరూరు,ఆగస్టు31(ఆన్‌లైన్): ప్రతి నెలా ఒకటో తేదీన వికలాంగ, వృద్ధాప్య, వితంతు పింఛన్‌ల పంపిణీ ప్రక్రియను ఇకపై ప్రతినెలా రెండవ తేదీన చేపట్టనున్నట్లు ఎంపీడీఓ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సెప్టెంబర్ 2న మరణించడంతో పింఛన్ల పంపిణీని 2న పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సాక్షర భారత్ గ్రామ కో ఆర్డినేటర్లకు శిక్షణ తరగతులు

వజ్రకరూరు,ఆగస్టు31(ఆన్‌లైన్): స్థానిక సెంట్రల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సాక్షరభారత్ గ్రామ కో ఆర్డినేటర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షకురాలు వరలక్ష్మి, మండల కో ఆర్డినేటర్ శివశంకర్‌లు శిక్షణనిచ్చారు.

ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

గుత్తి,ఆగస్టు31(ఆన్‌లైన్): స్థానిక యంపీడీఓ కార్యాలయంలో గత నాలుగురోజుల నుంచి వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. నాయకత్వం, నాయకత్వ లక్షణాలు, పారిశుద్యం – నీరు, సామాజిక తనిఖీలు గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. యంఆర్‌పిలు సావిత్రమ్మ, గోవిందరాజులు, లక్ష్మీనారాయణరెడ్డిలు వారికి శిక్షణ ఇచ్చారు.

మన పెద్దవడుగూరు మండలం

తాడిపత్రి, ఆగస్టు 31(ఆన్‌లైన్) :

24.8.10

* మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీవార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు జరిగాయి.

25.8.10

* ఎంపీడీవో కార్యాలయంలో వాడివేడిగా మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హౌసింగ్ అధికారులపై సర్పంచులు ధ్వజమెత్తారు.

26.8.10

* ఓంశాంతిఆధ్వర్యంలో రక్షాభంధన్ కార్యక్రమం జరిగింది.

27.8.10

* పెద్దవడుగూరులో జరిగిన ఒక వివాహానికి ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

28.9.10

* బందార్లపల్లి సమీపంలోని కొండలో వెలసిన సంజీవరాయుని ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు జరిపారు.

29.8.10

* పెద్దవడుగూరు ఎస్ఐ ఆధ్వర్యంలో దైవప్రసాద్ ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు.



మీ కోసం

తాడిపత్రిలోని ఆసుపత్రుల ఫోన్ నెంబర్లు

తాడిపత్రి, ఆగస్టు 31(ఆన్‌లైన్) :
గవర్నమెంటు హాస్పిటల్ – 08558222655
శ్రీదేవి నర్సింగ్‌హోం – 08558223855
ప్రజా నర్సింగ్‌హోం – 08558224713
ఓవిఆర్ నర్సింగ్‌హోం – 08558222624
శివజ్యోతినర్సింగ్‌హోం – 08558222674
శారదా నర్సింగ్‌హోం – 08558222305
విసిఆర్ నర్సింగ్‌హోం – 08558221690
శ్రీవేజా నర్సింగ్‌హోం – 08558223041
అరవింద నర్సింగ్‌హోం – 08558222835
కాంచాని హాస్పిటల్ – 08558226066
శ్రీలక్ష్మి నర్సింగ్‌హోం – 08558224956